హైదరాబాద్ వార్త

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

ప్రముఖ సినీ నటుడు మురళీ మోహన్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త : శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని సినీ నిర్మాత,ప్రముఖ నటుడు,డాక్టర్ మురళీ మోహన్ అన్నారు. రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మనిషి సంపూర్ణమైన జీవితంతో ముందుకు సాగుతారని తెలిపారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం.సంగీత,ఆలయ నిర్మాణ దాత సానేమ్ శ్రీనివాస్ గౌడ్,బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు జి.బాబూరావు, బిజెపి ఓబిసిసెల్ రాష్ట్ర నాయకులు సత్య నారాయణ ముదిరాజ్,జిల్లా ఓబిసిసెల్ ప్రధాన కార్యదర్శి వెంక టేష్, పద్మావతి, సందీప్, వై.గోపాల్, బాలక్రిష్ణలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

టికెట్ ధర కంటే.. స్నాక్స్‌కే ఎక్కువ

నగరంలో ఆగని మల్టీప్లెక్స్‌ల దోపిడీ

తినుబండారులకు ఇష్టానుసారంగా రేట్లు

ఏది కొనాలన్నా 100నుంచి 300 చెల్లించాల్సిదే

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న యజమానులు

చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు కొలతలశాఖ

హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: నగరానికి చెందిన రమేష్ తనతోపాటు మరో ఇద్దరు కుటుంబసభ్యులతో కలిసి ఎల్బీనగర్‌లోని ఓ మల్టీప్లెక్స్ థియేటర్‌కు సినిమా చూడానికి వెళ్లారు. విరామ సమయంలో కుటుంబ సభ్యుల కోసం స్నాక్స్ తీసుకుందామని క్యాంటీన్‌కు వెళ్లగా ఒక్క పాప్‌కార్న్‌కు 200, ఒక్కో కూల్‌డ్రింక్‌కు 100, రెండు సమోసాలకు 100 చొప్పున ఇలా ముగ్గురికి తీసుకోగా సుమారు వెయ్యిదాటింది. దీంతో అసహనం చెందిన రమేష్ సినిమా టికెట్ 200 పెట్టి కొంటే ముగ్గురికి కలిపి 600అయితే.. కేవలం కూల్‌డ్రింక్స్, స్నాక్స్‌కే 1100లు చెల్లించాల్సి వచ్చిందని వాపోయారు. అలాగే పంజాగుట్టలో పేరుమోసిన మల్టీప్లెక్స్ థియేటర్. రూ.30 విక్రయించాల్సిన90గ్రాముల పాప్‌కార్న్ ప్యాకెట్‌ను 310 రూ.లకు విక్రయిస్తున్నారు. రూ.20కి విక్రయించాల్సిన రెండు సమోసాలను ఏకంగా రూ.100కు విక్రయిస్తున్నారు. బేకరీల్లో రూ.10లభించే ఎగ్‌పఫ్‌ను ఏకంగా100 కు విక్రయిస్తున్నారు. ఇదే కాదు నగరవ్యాప్తంగా మల్టీప్లెక్సుల్లో మునిపడి మాదిరిగానే తినుబండారాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడంతో ప్రేక్షకుల్లో నిరాశ తప్పడం లేదు. మూడేళ్ల కితం ప్రభుత్వం థియేటర్లు, మల్టీప్లెక్స్‌ల్లో కూల్‌డ్రింక్, పాప్‌కార్న్ సమోసా, ఐస్‌క్రీం, నీళ్లబాటిల్ వంటి ఎమ్మెర్పీ ధరలకే విక్రయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొన్నిరోజులపాటు థియేటర్లు,మల్టీప్లెక్స్‌లలో కొన్నిరోజుల పాటు మార్పు వచ్చింది. కానీ ఇప్పుడు ఆ నిబంధనలను మల్టీప్లెక్స్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదు.సెలవు రోజుల్లో, తీరిక సమయాల్లో, స్నేహితులతో గానీ,కుటుంబ సభ్యులతో గానీ వినోదం కోసం కాసేపు సినిమా చూద్దామని థియేటర్‌కు వెళ్ళేవారికి లోపల తినుబండారాల ధరలు చూస్తే ప్రేక్షకుడి అహ్లాదం, ఆనందాన్ని ఆవిరిచేస్తున్నాయి. పట్టించనే వారు లేకపోడంతో థియేటర్, మల్టీప్లెక్స్‌ల యజమానులు ఇష్టారాజ్యంగా తినుబండారాలను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని తినుబండారాలకు ధరలను కూడా వారే నిర్ణయించుకుంటున్నారు. నగరంలో 120కిపైగా థియేటర్లు మల్టీ ప్లెక్స్‌లు ఉన్నాయి. సినిమా చూస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉన్న ప్రేక్షకు లకు విరామ సమయంలో తినిబండారాల ధరలు చూస్తే ముచ్చెమ టలు పడుతున్నాయి. విరామ సయంలో కుటుంబ సభ్యులకు ఏదైనా తినిపిద్దామనుకుంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సి న పరిస్థితి ఎదురవుతుంది. బయట ఉన్న ధరలతో పోలిస్తే థియేటర్ల లోపల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. టికెట్టుధర కంటే తినుబంవడారాల ధరలు అధికంగా ఉండటం ప్రేక్షకుడు జీర్ణించుకోలేకపోతున్నారు. **అంతా మా ఇష్టం..** ఏదైనా వస్తవు కానీ తినుబండారాలు కానీ తయారు చేసి వాటిని విక్రయించేందుకు ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. ఆవస్తువు నాణ్యత, ముడి పదార్థాల విలువకు కొంతమేర లాభాన్ని జోడించి ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. అయితే సినిమా థియేటర్లలో నిర్ణయించే తీరు మాత్రం ఎవరికీ అంతుబట్టడం లేదు. ఉదాహరణకు ఆలుగడ్డ మైదాపిండి తదితర వస్తువులతో తయారు చేసిన సమేసాను సుమారు రూ.10నుండి 15 ఖర్చుతో తయారు చేస్తుంటారు. ఈ సమోసాలను ఏకంగా ఒక్కోదానికి రూ.50కి అమ్మడం ఎంతవరకు సంమంజసం అని సాధారణ ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు.

డీజిల్.. హడల్

- ▼ గ్రేటర్‌లో పెరుగుతున్న డీజిల్ పొల్యూషన్
- ▼ వాతావరణంలో పెరుగుతున్న నైట్రోజన్ ఆక్సైడ్
- ▼ నిత్యం నగరంలో 40లక్షల లీటర్ల డీజిల్ వినియోగం
- ▼ డొక్కు వాహనాల్లో 70 శాతమే మండుతున్న డీజిల్
- ▼ పొగతో ఉక్కిరిబిక్కిరవుతోన్న సిటీజనులు

ఫీవర్ ఆస్పత్రి దారిలో వెళ్తున్న జిహెచ్ఎంసి వాహనం నుంచి వెదజల్లుతున్న పొగ

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త : డీజిల్ పొగ సిటీజనులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గ్రేటర్‌లో ఎయిర్ క్వాలిటీ భారీగా పడిపోతున్నది. గాలిలో ధూళికణాల తీవ్రత పెరిగిపోతున్నది. డొక్కు వాహనాలు విడుదల చేస్తోన్న ఉద్గారాల్లో నైట్రోజన్ ఆక్సైడ్ మోతాదు రోజు రోజుకూ పెరుగుతుండడంతో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయి.ఇంజిన్ సామర్థ్యం సరిగా లేని వాహనాల్లో వినియోగిస్తున్న డీజిల్ 70 శాతమే వినియోగం జరుగుతోంది. దీంతో భారీగా పొగ వెలువడుతోంది. ప్రధానంగా జిహెచ్ఎంసి భారీ ట్రక్కులు, ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు, జీపులు, ఆటోట్రాలీలు, సెవన్ సీటర్ ఆటోలు ఇతర డీజిల్ ఆధారిత వాహనాలు ఈ జాబితాలో ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో కోటికిపైగా జనాభా ఉంటే సుమారు 65లక్షల వాహనాలుండగా వీటిల్లో నిత్యం సుమారు 40లక్షల లీటర్ల డీజిల్, మరో 50లక్షల లీటర్ల పెట్రోలు అవసరం. డీజిల్ ఆధారిత వాహనాలు సుమారు 30 లక్షల వరకు ఉన్నాయి. వీటిలో వినియోగిస్తున్న డీజిల్ మొత్తం మండకపోవడంతో మిగిలిన నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ధూళికణాలు గాలిలో కలుస్తున్నాయి. మహానగరంలో డీజిల్ వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యంలో ప్రధానంగా నైట్రోజన్ ఆక్సైడ్ లున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో ప్రతిరోజూ సగటున 63.74 టన్నుల మేర నైట్రోజన్ ఆక్సైడ్‌లు వెలువడుతుంగా గ్రేటర్ నగరంలో 69.51 టన్నులు ఉత్పన్నమౌతున్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పేర్కొంటున్నారు. ఒక్కో వాహనం నుంచి వెలువడే పొగతో గాలిలో కాలుష్య తీవ్రత పెరిగిపోతున్నది. పాత వాహనాలను తీసేయాలని 2013లో సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు ఆది ఇంప్లిమెంట్ కాలేదని పర్యావరణవేత్తలు అంటున్నారు. రోడ్ల విస్తీర్ణం తక్కువగా ఉండటం, వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండటం కూడా పొల్యూషన్‌కు ప్రధాన కారణమవుతున్నదని అంటున్నారు. జీడిమెట్ల, నాచారం, ఉప్పల్, పాశమైలారం, మల్లాపూర్, గడ్డిపోచారం తదితర ప్రాంతాల్లో ఫార్మసీకి చెందిన బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీలు, కెమికల్ ఫ్యాక్టరీలున్నాయి. వీటి వల్ల కూడా గాలి కలుషితమవుతున్నది.

నైట్రోజన్ ఆక్సైడ్‌లతో ఉక్కిరిబిక్కిరే..

• నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత పెరిగితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు •నైట్రోజన్ ఆక్సైడ్లు గాలిలోని ఓల టైల్ ఆర్గానిక్ కాంపౌండ్ల (వీఓసీ)తో చర్యలొంది భూమిపై ఓజోన్ స్థాయిని పెంచుతాయి •ఆమ్ల వర్షాలు, పొగ మంజుకు కారణమవుతున్నాయి •మొక్కల ఎదుగుదలను అడ్డుకుంటాయి • వీటి తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతంలో దీర్ఘకాలికంగా గడిపితే మనిషి ఊపిరితిత్తుల పొరలు దెబ్బతినే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు •రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుందని చెబుతు న్నారు. ఫలితంగా శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటిస్, ఆస్తమా, దగ్గు తదితర వాటికి దారి తీసే అవకాశముందని స్పష్టం చేస్తున్నారు •నిత్యం నగర పర్యావరణంలోకి అతి సూక్ష్మ ధూళి కణాలు (పిఎం2.5), సూక్ష్మధూళి కణాలు (పిఎం10), సల్ఫర్ డయాక్సైడ్,కార్బన్ మొనాక్సైడ్, నైట్రో జన్ ఆక్సైడ్లు తదితర 40 రకాల కాలుష్య ఉద్గారాలు విడుదలవుతున్నాయి • ఇటీవల కాలంలో గతంతో పోలిస్తే నైట్రోజన్ ఆక్సైడ్ల తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

డీజిల్ పొగ.. సెగను అరికట్టాలిలా..

• పదిహేనేళ్లకు పైబడిన వాహనాలను రోడ్డెక్కకుండా చూడాలి • భారీగా పొగ వెదజల్లుతున్న వాహనాలను ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసు అధికారులు సీజ్ చేయాలి • ప్రతీ వాహనానికి ఏటా కాలుష్య తనిఖీలు విధిగా నిర్వహించాలి • గ్రేటర్ పరిధిలోని సుమారు 560 పెట్రోలు బంకుల్లో ఇంధన నాణ్యతపై నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలి. కల్తీ ఆనవాళ్లుంటే బంకులను సీజ్ చేయాలి.

అగ్రసేన్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బ్రిజ్ గోపాల్ బన్సల్ మృతి

చార్మినార్, మార్చి 13 ప్రభాతవార్త : ప్రముఖ వస్త్రాల వ్యాపార వేత్త,అగ్రసేన్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బ్రిజ్ గోపాల్ బన్సల్ (68) మృతి పట్ల పలువురు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అత్తాపూర్‌కు చెందిన బ్రిజ్ గోపాల్ బన్సల్ గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం బ్రిజ్ గోపాల్ బన్సల్ మృతి చెందారు. కాగా బ్రిజ్ గోపాల్ బన్సల్ అగర్వాల్ సమాజ్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారు.శ్రీ అగర్వాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న పురానాపూల్ శ్మశాన వాటిక అధ్యక్షులుగా,అగర్వాల్ సమాజ్ ప్రతినిధిలో పాటు పలు పదవులలో ఆయన కొన సాగారు.ప్రముఖ వస్త్రాల వ్యాపార వేత్త బ్రిజ్ గోపాల్ బన్సల్ మృతి పట్ల ఘాన్సీబజార్ డివిజన్ బిజెపి అధ్యక్షులు,పురానాపూల్ శ్మశాన వాటిక అధ్యక్షులు సత్యప్రకాష్ తాపెల్‌తో పాటు పాతబస్తీకి చెందిన వస్త్రాలు,బంగారం వ్యాపారులు,బిజెపి నాయకులు,అగర్వాల్ సేవా సమితి ప్రతినిధులు తమ సంతాపాన్ని తెలియజేశారు.బ్రిజ్ గోపాల్ బన్సల్‌కు భార్య,ఇద్దరు కొడుకులు,ముగ్గురు కుమార్తెలు కలరు.

సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలను నిలదీస్తూ ఎదురు నిలిచి గెలిచే నిజమైన 'ప్రజాసైన్యం'

చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త: ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు వారి లాభాపేక్ష కోసమే పనిచేస్తున్నాయే తప్ప ప్రజల కోసం కాదని 'ప్రజాసైన్యం' ఆవిర్భావ సభ విమర్శించింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ప్రజాసైన్యం' రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వేములవాడ రాజ్‌కుమార్ అధ్యక్షతన ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఆలిండియా దళితసేన చైర్మన్ జెబి.రాజు, విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ మంగారి రాజేందర్, శాస్త్రవేత్త డాక్టర్ గోలి మోహన్, గొల్లపల్లి దయానంద్‌రావు పాల్గొని ప్రసంగించారు. ప్రతి రాజకీయ పార్టీ పేద ప్రజలకు అది చేస్తాం ఇది చేస్తాం చెబుతున్నారని, అందరిని లక్షాధికారులను చేస్తాం అనడం తప్ప వాళ్లు మాత్రం కోట్లకు అధిపతులౌతున్నారని ఎద్దేవా చేశారు. ఈ సభలో సామాజికన న్యాయ సలహాదారు నాగుల శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు ఎ.తిరుపతి, సామాజిక నేత శైలజ బండారి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమితి అధ్యక్షుడు పి.రమణారెడ్డి, ప్రజాసైన్యం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల సునీల్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు టి.వీణ, ప్రధాన కార్యదర్శి కెపి.మంజరి, మూదిరాజ్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అందె అనీల్‌కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పి.రామంచంద్రయ్య, వడ్డెర సంఘం నేత నాగేశ్వరరావు, గౌడ సంఘం నేత హరిగౌడ్, సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమశక్తిని కేంద్రం ఆదానీ, అంబానీలకు దోచిపెడుతున్నది: ఎస్.బాల్‌రాజ్ ఆరోపణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.బాల్‌రాజ్

సైఫాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: శ్రమశక్తితో కార్మికులు సృష్టించిన సంపదను బడా పెట్టుబడిదారులైన ఆదానీ, అంబానీలకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆరోపించారు. కార్మికుల హక్కులపై ఉక్కుపాదం మోపుతూ కార్మిక చట్టాలను సవరించి కోడ్‌లుగా విభజించి కార్మికులకు ద్రోహం చేస్తూ కార్పోరేట్ సంస్థలకు ప్రయోజనం చేస్తున్న మోదీ ప్రభుత్వం కార్మికలోకం తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరుగుతున్న ఎఐటియుసి అనుభంద సంఘాల, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల శిక్షణా శిభిరం ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే నెల నుంచి ఆగస్టు 8 వరకు క్విట్ ఇండియా దినోత్సవంలో భాగంగా వివిధ రకాల ఉద్యమాలు చేపడతామని ఆగస్టు 9న హైదరాబాద్‌లో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఎఐటియుసి సినీయర్ నాయకుడు ఉజ్జని రత్నాకర్‌రావు మాట్లాడుతూ కార్మిక వర్గం రెట్టింపు ఉత్సహంతో సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, పి.ప్రేమ్‌పావని, కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు

జనప్రియ నగర్‌లో శివ రామంజనేయ త్రికూటాలయం పునర్నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బస్తీ, ఆలయ కమిటి సభ్యులు

యూసుఫ్‌గూడ, మార్చి 13, ప్రభాతవార్త : జనప్రియ నగర్‌లో దాదాపు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన శ్రీశివ రామాంజనేయ త్రికూటాలయం దేవాలయాన్ని ప్రస్తుతం దాతల సహకారంతో పునర్నిర్మాణ పనులను చేపట్టారు. దాదాపు 8వందల గజాల స్థలంలో శ్రీగణపతి స్వామి శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ మండపముల ఆలయంలను పునర్ని ర్మిస్తున్నారు. బస్తీలో స్థానికుల సహకారం రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తుండటంతో ఈఆలయాలను పునర్నిర్మిస్తున్నా రు. పనులు ఎంతో వేగవంతంగా జరుగుతున్నాయని తొందరలోనే ఆలయ పనులను పూర్తిచేస్తామని బస్తీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఎంతో మహిమలు కలిగిన ఈఆలయాలను ఇక్కడ పునర్నిర్మించుకోవడం తమకెంతో అదృష్టంగా భావిస్తున్నామని స్థానికులు పేర్కొం టున్నారు. ఈకార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు కొండం శ్రీనువాస్‌రెడ్డి, ఆలయ అధ్యక్షులు బొమ్మిడి నాగరాజు, బస్తీ ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సనపాల ఆదినారా యణ, ఆదిరెడ్డి, జి రాములు,పేశెట్టి సూర్యప్రకాష్, మురళి, తిరుపతిరావు, ముకుం దర్‌రెడ్డి, జయభేరి శ్రీనువాస్, విజయేందర్, చక్రపాని, శ్రీనువాస్ గౌడ్, సోమిరెడ్డి, సాయిరామ్, శ్రీనువాసచారి పాల్గొన్నారు.

టిఎస్‌పిఎస్‌సి వైబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవ్వడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శం

ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వైబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవ్వడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అఖిలభారత యువజన సమాఖ్య(ఏవైఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర విమర్శించారు. వెబ్‌సైట్ హ్యాక్ కావడంపై అనేక సందేహాలున్నాయని, టిఎస్‌పిఎస్‌సి అధికారుల ప్రమేయం లేకుండా ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యే అవకాశం లేదని, హ్యాంకింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, టిఎస్‌పిఎస్‌సిను తక్షణమే ప్రక్షాళన చేయాలని, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి బోర్డు ఇప్పటికే ఉద్యోగ పరీక్షల నిర్వహణలో విఫలం అయిందని, ఉద్యోగుల భర్తీ బాధ్యతలు తీసుకున్న బోర్డుకు ఇంటిదొంగల సమస్య కారణంగా ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్ళ నుంచి ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థుల్లో అపనమ్మకం ఏర్పడిందని, ప్రస్తుతం గ్రూప్-1, 2,3,4 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్‌లు జారీ చేశారని, అలాగే ఇతర విభాగాల్లోని పోస్టు భర్తీ ప్రక్రియ కూడా బోర్డు ద్వారానే కొనసాగుతోందని, ఇంతపెద్దఎత్తున ఉద్యోగాల భర్తీని చేపట్టడంలో చిన్నపొరపాటు జరిగినా లక్షలాది మందిపై ప్రభావం పడుతుందని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన బోర్డు తీరు సిగ్గుచేటని ధ్వజమెత్తారు. పేపర్ లీకేజీ ఘటనతో వారంతా ఆందోళనకు గురవుతున్నారని, టిఎస్‌పిఎస్‌సి ప్రస్తుతం వాయిదా వేసిన రెండు పరీక్షల సమాచారం మాత్రమే బయటకు పొక్కిందా లేక ఇంతకుముందే జరిగిన పరీక్షలు, త్వరలో జరగాల్సిన పరీక్షల సమాచారం ఏమైనా బయటికి వెళ్లిందా అనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు.

ఆడ, మగ తేడా లేకుండా సమానంగా చూడాలి

ప్రముఖులను సత్కరిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

సైఫాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: మహిళలు ఏది సాధించాలన్న కుటుంబ సహకారం అవసరమని, ఆడ, మగ పిల్లలు అనే తేడా లేకుండా ఇద్దరిని సమానంగా చూసే మార్పు కుటుంబం నుంచి ప్రారంభం కావాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి సూచించారు. ముఖ్యంగా పిల్లలు సెల్‌ఫోన్‌లు, టివిల జోలికి వెళ్ళకుండా కళల పట్ల ఆసక్తి కలిగేలా చూడాలని, అలాగే మన సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పాలని ఆమె చెప్పారు. శోభాకృత్ ఉగాదివేడుకలు భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన వేదికపైన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పలు జిల్లాల నుంచి నర్తకులను రప్పించి వారికి రవీంద్రభారతి ప్రధాన వేదికపైన నృత్యం చేసేందుకు అవకాశం కల్పించిన నిర్వహకులు లలితారావు, రమణారావులను ఆమె అభినందించారు. దేశ సంస్కృతికి ప్రతీక కళలు అని ఆమె అభివర్ణించారు. నటి సబిత భమిడిపాటి మాట్లాడుతూ కళాకారిణులు చేసిన నృత్యాలు అద్భుతంగా ఉన్నాయని వారికి శిక్షణ ఇచ్చిన గురువులు అభినందనీయులన్నారు. నాట్య గురువు డా.సుధాకర్ మాట్లాడుతూ నాట్యమంటే యజ్ఞమని ఆ స్థాయిలో యాగం లలిత, రమణారావులు జరిపారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారత్ వరల్డ్ రికార్డ్ అధ్యక్షుడు రమణారావు అధ్యక్షత వహించగా, దైవజ్ఞశర్మ, నాట్య గురువులు భానుప్రియ, రత్నశ్రీ, కళ్యాణి, బవ్యసాయి, కృష్ణప్రియ, రమాదేవి, విజయలక్ష్మి, సరస్వతి, కృష్ణవేణి తదితరులను అతిథులు ఘనంగా సత్కరించారు.

ఒయూ ఇంజనీరింగ్ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు

వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో సర్టిఫికెట్ తీసుకుంటున్న ప్రొ.శ్రీరాం వెంకటేష్ ఇతర ప్రొఫెసర్లు

తార్నాక, మార్చి 13 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీల ఇంజనీరింగ్ కళాశాల పలు విభాగాల్లో ప్రతిష్టాత్మక ఐఎస్ఓ(ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) సర్టిఫికెట్ సాధించింది. ఈ సర్టిఫికెట్‌ను వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ చేతుల మీదుగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్‌తో పాటు వివిధ విభాగాల ప్రొఫెసర్లు తీసుకున్నారు. పర్యావరణ గ్రీన్ ఆడిట్‌లో ఐఎస్ఓ14001 ఎనర్జీ ఆడిట్‌లో ఎస్ఓ 50001 ధృవీకరణ లభించింది. నాణ్యమైన విద్య, రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్న గంగా, కిన్నెర, బాలికల హాస్టల్లో మెసల్‌లు, ఇంజనీరింగ్ కాళాశాల క్యాంటిన్, యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లకు ఫుడ్ సేఫ్టీ ఎఎస్ఓ 22000తో గుర్తించింది. ఆయా విభాగాల్లో నాణ్యతతో రాజీ లేకుండా కృషి చేసిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేశ్ ఆయా విభాగాల అధిపతులు, పరిపాలనా అధికారులను వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మి నారాయణ, ఓఎస్డీ ప్రొ.బి.రెడ్యానాయక్, ప్రొ.మల్లేశం, ప్రి.మంగునాయక్ ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో పైప్‌లైన్ మరమ్మత్తు

పైప్‌లైన్ పనులు చేస్తున్న సబ్బంది

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్‌లోని చెప్పల్ బజార్‌లో సోమవారం మంచి నీటి పైప్ లైన పగలి పోయి నీరు రోడ్డు మీద పొంగి పోర్లడంతో స్థానిక ప్రజలు అంబర్‌పేట నియోజక వర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కారించాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ భీష్మదేవ్, పాండురంగ, క్రాంతి, మహేందర్, రామ్‌రాజ్ తదితరుల పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో ఉరివేసుకొని రోగి ఆత్మహత్య

సికింద్రాబాద్, మార్చి 13 ప్రభాతవార్త : మద్యానికి బానిసైన ఓ యువకుడు గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్చారు. కోలుకున్న తరువాత ఆస్పత్రి భవనంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, ఆస్పత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడ ముగ్గబస్తీకి చెందిన సైదులు కుమారుడు సాయి (23) మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 10న గుర్తు తెలియని పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే గాంధీఆస్పత్రికి తరలించగా చికిత్స పొంది ఆరోగ్యం మెరుగుపడింది. వైద్యులు

మానసిక ప్రశాంతతకు దేవాలయాలు దోహదపడతాయి

పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం

మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 13, ప్రభాతవార్త : మానసిక ప్రశాంతతకు దైవచింతనకు దేవాలయాలు దోహదపడ తాయని పిసిసి సభ్యులు డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియో జకవర్గం మూసాపేట్ యాదవ్ బస్తీలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా డాక్టర్ సత్యం శ్రీరంగం స్వామివారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవితంలో దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా మారుతున్నాయన్నారు. వారానికి ఒక్కరోజైనా సమీపంలోని ఆలయాలను సందర్శిస్తే ప్రశాంతత లభిస్తుం దన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్య, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. స్వామివారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లప్పుడు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, చైర్మన్ కుమార్‌యాదవ్, ఎల్లేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, నర్సింహాయా దవ్, రాజకుమార్‌యాదవ్, బత్కోరలింగం, పరమేష్, మల్లేష్ యాదవ్, అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.

చేనేతను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిది

ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్

చేనేత కళాకారులను సన్మానిస్తున్న శైలజా రామయ్యర్

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: చేనేత కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్ సూచించారు. సోమవారం శ్రీనగర్‌లోని సత్యసాయినిగమామంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన సంప్రదాయ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఇక్కడి వస్త్రాలు చాలా ఆకర్షణీ యంగా ఉన్నాయని, చేనేత కళాకారుల నైపుణ్యం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. తెలంగాణకు చెందిన చేనేత కళాకారులు ఆరుగురికి నగదు పురస్కారంతో పాటు ఘనంగా సత్కరించి వారి ప్రతిభను ప్రశంసించారు. చేనేత కళాకారులను ప్రోత్స హిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాస్‌రావు, వినయ్‌కుమార్‌లను అభినందించారు. దేశంలోని ప్రముఖ చేనేత కళాకారులు తమ ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ చీరలను సుమారు 100కుపైగా స్టాల్స్‌లో ఈనెల 21వరకు ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మినిస్ట్రిఆఫ్ టెక్స్‌టైల్ ఇన్ఫర్మేషన్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, హాండ్లూమ్ క్యూరేటర్ శ్రీదేవి నిరుప్ తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లి, బహదూర్‌పల్లి రహదారిలో డివైడర్, సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలి

మైసమ్మగూడ వద్ద ప్రమాదం జరిగిన స్థలం

కొంపల్లి,మార్చి13 ప్రభాతవార్త: దూలపల్లి నుంచి బహదూర్‌పల్లికి తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ మీదుగా వేళ్ళే రహదారిలో మైసమ్మగూడ సర్కిల్ వద్ద డివైడర్ లేకపో వడంతో తరచూ ప్రమాదాలు జరుగు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు, స్థానికు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూలపల్లి నుంచి బహదూర్‌పల్లి వెళ్ళే రోడ్డు చిన్నగా ఉండడం,అదే దారిలోని మైసమ్మగూడలో మల్లారెడ్డి ఇంజనీరంగ్ కళాశాల ఉండడం తో విద్యార్థులతో ఆ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ఈ రహదారిలో డివైడర్,సిగ్నల్స్ లేకపోవడంతో ప్రయా ణీకులు వేగంగా నడపడం,రాంగ్‌రూట్లో వెళ్ళడం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చర్చించుకుంటు న్నారు. సోమవారం మైసమ్మగూడ సర్కిల్ వద్ద కారు, బైకును ఢీకొట్టిన సంఘటనలో ఓ విద్యార్థి తలకు తీవ్రగాయాలవడంతో 108 సహాయంతో సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు మైసమ్మగూడ సర్కిల్ వద్ద డివైడర్, సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రకాశం నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివాస గృహాల వారు ఆందోళన చెందవద్దు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం

ప్రకాశం నగర్ ఎక్స్‌టెన్షన్ వాసులతో సమావేశం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత శ్రీహరి, బీజేపీ నేత భూమయ్య

బేగంపేట మార్చి 13,ప్రభాతవార్త : బేగంపేట డివిజన్ ప్రకాశం నగర్ ఎక్స్‌టెన్షన్ లో భూమిని తాము కొనుగోలు చేసామని,న్యాయస్థానం నుంచి తమకు అనుమతి పత్రాలు ఉన్నాయని చెపుతూ బిల్డర్ కు సంబంధించిన వారు వారి స్థలంలో చదును చేయడంతో పాటు కూల్చివేతలు నిర్వహిస్తుండటంతో ఆందోళన చెందిన బస్తీ వాసులు ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి దృష్టికి తీసికెళ్లడంతో సోమవారం బస్తీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో స్థానిక బస్తీ అసోసియేషన్ సభ్యులతో పాటు బీజేపీ నేత భూమయ్య,బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి,నారాయణరావు,నరేష్,తదితర నాయకులు సమావేశం నిర్వహించి బస్తీ వాసులకు అండగా ఉండాలని నిర్ణయించారు.ఇదే విషయాన్ని బీఆర్ఎస్ నేత శ్రీహరి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫోన్‌లో విషయం తెలియజేయడంతో ఆయన ఫోన్‌లో మాట్లాడి బస్తీవాసులకు భరోసా ఇచ్చారు.

ఒక్క ఇల్లు కూలినా ఊరుకునేది లేదు : ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ లో గడచిన రెండు రోజులుగా అక్కడ ఉన్న గోడౌన్స్ తొలగిస్తున్నారని,స్థానిక బీఆర్ఎస్ నేత శ్రీహరి తన దృష్టికి తీసుకు వచ్చారని,ఖాళీ స్థలాల సమస్యపై తాను మాట్లడనని,పేదలు నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదని,తాను వారికి అండగా నిలుస్తానని బస్తీ వాసులకు ఎమ్మెల్యే హమీ ఇచ్చారు.గతంలో కూడా ఈ ప్రాంతంలో బస్తీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో తాను పాల్గొన్న సమయంలోనూ ఇదే విషయాన్ని స్పష్టం చేసానని,ఇప్పుడు కూడా అదే చెపుతున్నానని,ఎమ్మెల్యే వారికి వివరించారు.రెండు రోజుల్లో తాను బస్తీలో పర్యటిస్తానని వారికి భరోసా ఇచ్చారు.

2023 స్వచ్ఛత ఉత్సవ్‌కు ధరఖాస్తుల ఆహ్వానం

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్, మార్చి 13 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం, ఘనవ్యర్థాల నిర్వా హణలో ప్రతిభ కనబర్చిన మగువలకు ' మహిళా ఐకాన్ లీడింగ్, స్వచ్ఛత ఉత్సవ్-2023' పేరుతో అవార్డులతో సత్కరించేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం సమావేశమం దిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత, స్వయంసహాయక, చిన్న తరహా, స్టార్టప్, యెన్‌బివోతో పాటు సామాజిక రవాణా, డిఆర్సీసి కేంద్ర నిర్వాహన, చెత్తతో కళాకృతులు, తడిచెత్తను వినియోగంచుకోవడం, శిక్షణలు, సాంకేతికపరంగా విభిన్న రకాలు తయారు చేసే రంగాలలో ఆసక్తి కలిగిన మహిళలు ఈనెల 15లోగా ధరఖాస్తులు చేసుకేవాలన్నారు. ఈవిషయమై ఆయా వార్డులలో తెలియజేయాలన్నారు. ఈఅవార్డులను జూన్ 5 ప్రదానం చేస్తామని మరిన్ని వివరాలకు 9542715377 నంబర్‌కు సంప్రదించగలరని సూచించారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సాత్విక్, సివో మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

సెటిల్‌మెంట్ కార్యాలయాలపై చర్యలు తీసుకోవాలి

చాంద్రాయణగుట్ట, మార్చి 13 ప్రభాతవార్త : నగర శివార్లలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న సెటిల్‌మెంట్ కార్యాలయాలు అమాయకుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆ కార్యాలయాల నయాదందాపై పోలీసులు కన్నెత్తి చూడకపోవడం కారణంగా ఇటీవల బాలాపూర్ డిగ్రీ విద్యార్థి డెగావత్ పవన్ హత్యకు గురయ్యాడని ఎంఐఎం నాయకుడు సాలం హామ్‌ది సంచలన వాఖ్యలు చేశారు. సోమవారం పాతబస్తీ ఫలక్‌నుమాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. షాహిన్‌నగర్, చాంద్రాయణగుట్ట, బార్కస్, పహాడిషరీఫ్‌లలో వెలిసిన సెటిల్‌మెంట్ కార్యాలయాలు అమాయకుల జీవన్మరణాలను శాసిస్తున్నాయన్నారు. ఎంఐఎం మీడియా సంస్థ చైర్మన్ సెటిల్‌మెంట్ కారణంగానే డిగ్రీ విద్యార్థి పవన్ నిండు ప్రాణం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కార్యాలయాలు లేకపోతే పవన్ ఈరోజు బ్రతికే వాడన్నారు. పవన్ ప్రేమకు రూ.5 లక్షలు వెలకట్టిన చైర్మన్‌తో పాటు అతని వెనుక సెటిల్‌మెంట్ దందాలను నడిపిస్తున్న వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కొంతమంది ప్రభుత్వ అధికారులతో కలిసి ఓ పెద్ద వ్యవస్థనే నడుపుతున్నారన్నారని తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్‌లఉ సృష్టిస్తూ అమాయకుల కోట్లాది రూపాయలఉ దండుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా హైదరాబాద్, రాచకొండా పోలీసులు వెంటనే సెటిల్‌మెంట్ కార్యాలయాలపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తెలుగుకవి కందుకూరి రుద్రకవి

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ప్రసంగిస్తున్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: మొట్టమొదటి యక్షగాన కర్తగా ప్రసిద్ధులు, తెలుగుకవి కందుకూరి రుద్రకవి అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. సోమవారం త్యాగరాయ గానసభ నిర్వహణలో శతాబ్ది పూర్వు మహనీయుల యాదిలో భాగంగా ప్రముఖ కవి కందుకూరి రుద్రకవి జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ 16వ శతాబ్దాని కిచెందిన రుద్ర కవి, కృష్ణదేవరాయల అస్థానంలో అష్టదిగ్గజ కవులలో కందుకూరి రద్రకవి కూడా ఒకరని లోకోక్తి కానీ అందుకు ఆధారాలు లేవని అన్నారు. రుద్రకవి కావ్యాలు తెలుగు సాహిత్యంలో ప్రత్యేకతను సంతరించుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితికిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు, కేంద్ర సాహిత్యపురస్కారగ్రహీత చొక్కాపు వెంకటరమణ, సిక సంయుక్త కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల శాశ్వత సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : ఎం.యుగంధర్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 13, ప్రభాతవార్త : వీధి కుక్కల స్వైర విహారం చేస్తూ పలువురిని గాయపరుస్తున్న శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఎం.యుగంధర్‌రెడ్డి ఆరోపించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో గల వినాయకనగర్, నవజీవన్‌నగర్‌లో వీధి కుక్క చెలరేగిపోయి సుమారు 16మందిని గాయపరచాయన్నారు. పలు ప్రాంతాల్లో కుక్కల బారినపడి పలువురు గాయపడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. అప్పుడప్పుడు వీధి కుక్కల బారిన పడి బాధితుతులు గాయపడితే కుక్క కరిసిన వెంటనే తీసుకోవలసిన తగు జాగ్రత్తలు గురించి బాధితులకు క్షుణంగా వివరించడం వారు తీసుకోవలసిన వైద్యం గురించి చెప్పడం బాగుంది కానీ కుక్క కరవకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి ఎందుకు తెలయజేయడం తేదన్నారు. సంఘటన జరిగిన అనంతరం బాలానగర్ డివిజన్‌లో జిహెచ్ఎంసి రెండు టీమ్‌లతో కూడిన యంత్రాంగం పలు కాలనీలలో తిరిగి సుమారు 15వీధి కుక్కలను పట్టుకున్నట్లు తెలిపారు బాగుంది కానీ డివిజన్ పరిధిలో పలు కాలనీలు ఉన్నాయి వాటి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

ఉన్నతాధికారులతో మేయర్ సమీక్షా సమావేశం

అధికారులతో చర్చిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్,మార్చి13 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతా ధికారు లతో సోమవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ పరిధి లో రోడ్డు విస్తరణ, రోడ్డు వర్క్స్, ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణం, బస్తీ దవాఖాన, డంపింగ్‌యార్డు, శానిటేషన్, పార్కు అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు,క్రీడా ప్రాంగణం,పట్టణ అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఉన్నతాధి కారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎస్ఈ, డీఈ,ఏఈలు, ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమాలు కాలనీల ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి

మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షుడిగా ఎంపికైన సీతారాం ధూళిపాలకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి

నార్సింగి, మార్చి 13 ప్రభాతవార్త : మణకొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షుడిగా మూడోమారు ఎంపికైన సీతారాం ధూళిపాళ్లకు ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకు రావడంలో సీతారాం కృషి అమోఘమన్నారు. ఏ కాలనీలో సమస్య ఉన్నా వెంటనే సంబంధిత ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియ జేసి పరిష్కరింప చేయడంలో సీతారాం ముందుంటున్నారన్నారు. అలాగే వివిధ అంశాలపై ప్రజలను చైతన్యంతులుగా మార్చేందుకు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు సైతం కాలనీల ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. నిత్యం కాలనీల్లో తిరుగుతూ పార్కులు, తాగునీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్ల వంటివి పరిశీలించి, ఏమైన సమస్య ఉంటే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కారం అయ్యేంత వరకు వెంట పడడం వలన మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్‌కు ఇక్కడి ప్రజలలో మంచి ఆదరణ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్‌రావ్, రామ సఉబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, గంగా ధర్, శ్రీకాంత్, శ్రవణ్, కిరణ్, మహిళా నాయకురాళ్లు విజయ లక్ష్మీ, శివగంగా, సురేఖ కాలనీ వాసులు దిలీప్ పాల్గొన్నారు.

హైదరాబాద్,మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌ను గన్‌ఫౌండ్రిలో సరళిని పర్యవేక్షిస్తున్న గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,బిజెపి నాయకులు రాకేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జంపనప్రతాప్‌ను పరామర్శించిన మన్నెక్రిషాంక్

జంపనప్రతాప్‌ను పరామర్శిస్తున్న మన్నెక్రిషాంక్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 13 ప్రభాతవార్త: ద్విచక్రవాహ నంపై పడి ప్రమాదానికి గురైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌ను రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్ సోమవారం బోయిన్‌పల్లి లోని జంపన నివాసంలో కలిసి పరామర్శించారు. కంటో న్మెంట్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే జంపనప్రతాప్ త్వరగా కోలుకోవాలని క్రిషాంక్ అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఆసుపత్రి ఎండి.నంది కిషోర్, నాయ కులు షిరాజ్, షకీబ్, అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : అఖీల్ యాదవ్

4వ వార్డు రాజలింగం గార్డెన్‌లో పర్యటించిన బద్రినాథ్ యాదవ్

అడ్డగుట్ట, మార్చి 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 4వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అందు వల్ల వచ్చే బోర్డు ఎన్నికల్లో తనను గెలిపించాలని 4వ వార్డు నేత చిర్రబోయిన అఖీల్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజలింగం గార్డెన్ బస్తీలో ఆయన పర్యటించి బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిహెచ్ఎంసి మారేడ్‌పల్లి మాజీ కార్పోరేటర్ అనితా బద్రినాథ్‌యాదవ్ తనయుడు అఖీల్ యాదవ్ 4వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నందుకు స్థానికులు అభినందనలు తెలియజేశారు.

మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: బిఆర్ఎస్ రాష్ట్ర నేత, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా మాజీ నగర మేయర్ బొంతు రామ్మోహన్, నగర బిఆర్ఎస్ నేతలఉ ఆజమ్ ఆలీ, మాజీ కార్పొరేటర్ మమత, నాయిని దేవేందర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినోత్సవ కార్యక్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు సిరిగిరి శ్యామ్, కార్తీక్‌యాదవ్, రాజేశ్, అజ్జు, సాయియాదవ్, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్,మార్చి13 ప్రభాతవార్త: 33/11కేవీ నిజాంపేట్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం 11కేవీ నిజాంపేట్, శ్రీనివాస్ కాలనీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ ఉండదని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ ఫీడర్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు, హెరిటేజ్ లేన్, పాలంపల్లి విల్లాస్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, శ్రీనివాస్ కాలనీ ఫీడర్ పరిధిలోని శ్రీనివాస్ హౌజింగ సొసైటీ,బాలాజీ మెడోస్, కేటీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున వినియోగదా రులు గమనించి సహకారించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, మార్చి 13 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ, జాగృతి జాతీయ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మ దినం సందర్భంగా సోమవారం పాత బస్తీ పురానాపూల్‌లోని మూసా ఖాద్రి దర్గాలో తన్వీర పాషా, హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె.శ్రీకాంత్,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ, పెండ్యాల లక్ష్మణ రావు, ఇంతియాస్,సురేష్‌తో పాటు పలువురు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 13 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 14వ తేదీ మంగళవారం ఉదయం 10 నుంచి 11 గంటలు వరకు విత్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఎఇ శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా రెపరెపలాడడం ఖాయం

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా రెపరెపలాడడం ఖాయమని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్ పరధిలో 'ప్రజాగోస-బిజెపి భరోసా' కార్నర్ మీటింగ్‌లను నిర్వహించినందు కుగాను శక్తికేంద్రం ఇంచార్జ్‌లు, బూత్ కమిటీ అధ్యక్షులను సత్కరించే కార్యక్రమం జరిగింది. 'ప్రజాగోస-బిజెపి భరోసా' కార్నర్ మీటింగ్‌లతో బిఆర్ఎస్ నేతల్లో భయం పట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ 'ప్రజాగోస-బిజెపి భరోసా' కార్నర్ మీటింగ్‌లతో బిఆర్ఎస్ నేతల్లో భయం పట్టుకుందని, ఈ సమావేశాలు విజయవంతంగా జరిగా యని, బిజెపి పార్టీ బలోపేతానికి మరిన్న ప్రజాధరణ కార్యక్ర మాలు చేపట్టడంతో పాటు, ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలను, దేశాభివృద్ధి కోసంచేస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన పిలుపునిచ్చారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా నిర్వహించిన ఈ సమావేశాలు బిఆర్ఎస్ పార్టీ నేతల్లో భయం పట్టుకుందని, ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారనడానికి కార్నర్ మీటింగ్‌లకు వచ్చిన ప్రజలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర నేత ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, ఎం.ఉమేశ్, పి. నర్సింగరావు, ఆకుల సురేందర్, సురేశ్, నర్సింహా, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్లార్ఐటిఎంలో ప్రారంభమైన టెక్నికల్ ఫెస్ట్ వెలారస్2కె23

బ్రోచర్ విడుదల చేస్తున్న రాజు కంచిబొట్ల, మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డా.కెవి.రెడ్డి

దుండిగల్, మార్చి 13 ప్రభాతవార్త : నగర శివారు దుండిగల్ పరిధి లోని మర్రి లక్ష్మ ణ్‌రెడ్డి ఇనిస్టిట్యూ ట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (ఎమ్మె ల్లార్ ఐటిఎం), ఫార్మాసీ (ఎమ్మెల్లార్ఐపి) కళాశాలలు సంయుక్తంగా రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ (వెలారస్ 2కె23) సోమవారం ప్రారంభమైంది. ఈఫెస్ట్‌లో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున్న పాల్గొని వివిధ రకాల సాంకేతిక ఆవిష్కరణలు ప్రదర్శించారు. ముఖ్యంగా రోబోటిక్స్ తయారీలు, కోడింగ్ డీకోడింగ్, పోస్టర్ ప్రెజెంటేషన్, ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ కాంటెస్ట్, ఎలక్ట్రిక్ అండ్ బ్యాటరీ వెహికల్ తయారీ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గౌరవ అతిథిగా రాజు కంచిబొట్ల మాట్లాడుతూ ఇటువంటి జాతీయ స్థాయి సాంకేతిక విజ్ఞాన సదస్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ఎన్నో రకాల నూతన ఆవిష్కరణల పట్ల అభిరుచులు అవగాహన కలుగుతుందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాల న్నారు. ఆధునాత సాంకేతిక పరిజ్ఞానాన్ని అంద

పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగం

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న పేదలకు మందులను అందిస్తున్న గంగిడి మనోహర్‌రెడ్డి

మెహిదీపట్నం, మార్చి 13, ప్రభాతవార్త : పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ దేవర కరుణాకర్ జ్ఞాపకార్థం, జనహిత టారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం గుడిమల్కాపూర్ బోజగుట్ట వివేకానందనగర్‌లో ఉచిత వైద్య శిబిరం, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గంగిడి మనోహర్‌రెడ్డితో పాటు బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావులు హాజరై దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మందులు, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు వైద్య రంగం.. వ్యాపార రంగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ నాయకులు వి.భుజేందర్‌కుమార్, దేవర వంశీ, నామ యాద గిరినేత, శ్రీకాంత్‌సాగర్, ముఖేష్ సాగర్, అశ్విన్‌మోదీ, సురేం దర్, వెంకటస్వామి స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

రాజుకాలనీలో వినాయక, దుర్గామాత మండప నిర్మాణానికి కృషి : వడ్డేపల్లి

భూమిపూజలో పాల్గొన్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనీలో సాయి హోటల్ స్ట్రీట్ నివాసులైన వీర హనుమాన్ మంచాల యూత్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు గణేష్ మండపం, దుర్గామాత మండపం వేయించే బాధ్యత తనదేనని అడ్వైజరీ కమిటీ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు భరోసా ఇస్తూ సోమవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ రాజుకాలనీలో గణేష్ దుర్గామాత మండప నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తానమి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, శంకర్‌రెడ్డి, నర్సి రెడ్డి, సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకట్‌చిన్నారెడ్డి పాల్గొన్నారు.

4వ వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాను : నళిని కిరణ్

కంటోన్మెంట్,మార్చి 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 4వ వార్డు సభ్యురాలిగా 6 ఎసంవత్సరాల పాటు పనిచేసి 4వ వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని మాజీ బోర్డు సభ్యురాలు పనస నళిని కిరణ్ తెలిపారు. సోమవారం పికెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే బోర్డు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా 4వ వార్డు నుంచి పోటీ చేస్తున్నామన్నారు. 4వ వార్డు ప్రజల ఆశీస్సులు, దీవెనలతో తమను గెలిపిస్తే 4వ వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు దశరత్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఇన్‌ఛార్జిగా డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్

మంత్రి కేటిఆర్‌కు అభినందనలు తెలుపుతున్న మెడికల్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట, మార్చి 13 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటిఆర్‌ను సోమవారం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. పార్టీ శ్రేణులను ఏకం చేసి ఆత్మీయ సమ్మేళనాలను, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాలుగు నెలల పాటు నిర్వహించేందుకు అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా పెద్దపల్లి జిల్లాకు ఇన్‌ఛార్జిగా తన పేరును ఖరారు చేసినందుకు సిఎం కేసిఆర్,కేటిఆర్‌లకు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

చార్మినార్,మార్చి 13 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ తీవ్ర గాయాల పాలైన సంఘటన సోమవారం మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు కథనం ప్రకారం.. కోకాపేట్‌కు చెందిన శివశంకర్ (46) డ్రైవర్. సోమవారం ఉదయం పాతబస్తీ కాలీకబర్ రహదారి మీదుగా శివశంకర్ వాహనంలో ఐదు రూపాయాల భోజనాన్ని మలక్‌పేట్ ప్రాంతానికి తీసుకెళ్తున్న సమయంలో తాను నడిపిస్తున్న వాహనం ఆర్‌టిసి బస్సును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన డ్రైవర్ శివశంకర్‌ను పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తర లించారు.

అస్కార్ అవార్డు తెలుగువారికే కాకుండా భారతీయులకు ఒక పండవ

సైఫాబాద్, మార్చి 13 ప్రభాత వార్త: నాటు నాటు –పాటకు అస్కార్ అవార్డు రావడం తెలుగు వారికే కాకుండా, భారతీయులకు, ప్రపంచంలోని తెలుగు వారందరికి ఒక పండవ లాంటిదని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు కొనియాడారు. ఈ పాటకు పనిచేసిన సంగీత దర్శకుడు కీరవాణి, రచయిత చంద్రబోస్, పాటకు జీవం పోసిన జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ ఇతరులకు ఆయన ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు.

మొల్ల రామాయణం చరిత్రలో నిలిచిపోయింది

తెలంగాణ రాష్ట్రీయ కుమ్మరి సంఘం నేతలు

మొల్ల విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాన రాష్ట్రీయ కుమ్మరి సంఘం నేతలు

ధర్నాచౌక్, మార్చి 13, ప్రభాతవార్త: ఎంతమంది రామాయణం రాసినా కాలగర్భంలో కలసిపోయాయి కానీ మొల్ల రామాయణం మాత్రం చరిత్రలో నిలిచిపోయిందని తెలంగాణ రాష్ట్రీయ కుమ్మరి సంఘం నేతలు కొనియాడారు. సోమవారం కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ట్యాంక్ బండ్‌పై ఆమె విగ్రహం వద్ద తెలంగణ రాష్ట్రీయ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 600 ఏళ్ల క్రితమే వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదిం చిన పండితురాలు కవయిత్రి మొల్ల అని గుర్తు చేశారు. కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన మొల్ల కడప జిల్లా బుద్వేలు మండలం గోపవరం గ్రామంలో జన్మించిందని, ఆమె శ్రీకృష్ణదేవరాయలు కాలానికి చెందిన కవయిత్రిగా చారిత్రక ఆధారాలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రీయ కుమ్మరి సంఘం అధ్యక్షులు మహేందర్, నాయకులు నడికుడి యాదగిరి, వీరేశం, మల్లారపు శ్రీను, రాజు, సత్యనారాయణ, లక్ష్మి, జగన్, అశోక్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన : బండారి వెంకటేష్

మెహిదీపట్నం, మార్చి 13, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోతొక్కి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో నియంతపాలన కొనసాగిస్తున్నారని టిడిపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి వెంకటేష్ ఆరోపించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం జియాగూడ డివిజన్‌లోని బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టుపెడుతూ తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా బండారి వెంకటేష్ మాట్లాడుతూ..ఎంతో మంది అమరవీరుల త్యాగల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ నేడు రాబంధుల పాలైందన్నారు. నీళ్ళు, నిధులు, నియామాకల పేరుతో ఉద్యమించిన తెలంగాణలో ఒక్క ఎకరమైనా తడిసిందా అని ప్రశ్నించారు. రాష్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగులు రాలేదు కానీ కేసీఆర్ కుటుంలోని వారందరికి ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవ చేశారు. సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కేసీఆర్, ప్రభుత్వ రంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ తన గుప్పిట్లోకి తెచ్చుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌సింగ్ నర్సింగ్‌రావు, బాలేశ్వర్ గుప్తా, దేవేందర్, శివరాజ్, రహీం, శ్రీను, రాఖేష్‌గౌడ్ మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

జక్కుల మహేశ్వర్ రెడ్డి

మెరుగైన వైద్యానికి లక్ష రూపాయల ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, మార్చి 13 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. 1వ వార్డు చిన్నతోకట్ట ప్రాంతానికి చెందిన బి.అంజయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసీ పత్రాన్ని ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజు, చంద్రమోహన్, రమేశ్, జైహింద్, సుధాకర్, నవతేజ్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి ప్రక్రియను ఈనెలలోనే పూర్తి చేయండి

విద్యుత్ యాజమాన్యాన్ని కోరిన ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ

పిఆర్‌సిపై జరిగిన చర్చల్లో పాల్గొన్న చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ అంజయ్య తదితరులు

హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సి ప్రక్రియను ఈనెలలోనే పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ (టిఈఈజేఏసీ) విద్యుత్ యాజమాన్యాన్ని కోరింది. ఈమేరకు సోమవారం విద్యుత్ సౌధలో జరిగిన చర్చల్లో సంస్థనుంచి ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావు, టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి, ఎన్‌పిడిసిఎల్ సిఎండీ గోపాల్‌రావు, జెఎండీ శ్రీనివాస్‌రావులు హాజరయ్యారు. అలాగే ఉద్యోగుల జేఏసీ నుంచి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ అంజయ్యలతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన చర్చల్లో పిఆర్‌సి సమావేశాన్ని మరో వారం రోజులపాటు వాయిదా వాయాల్సిందిగా యాజమాన్యం కోరగా టిఈఈజేఏసీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకుని మేనేజ్ మెంట్ ప్రతిపాదనను అంగీకరిస్తూ ఈనెలలోనే ప్రక్రియ పూర్తి చేయాలని, సవరించిన జీతభత్యాలను ఈనెలజీతంతోనే ఇవ్వాల్సిందిగా యాజమాన్యాన్ని కోరినట్లు చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ అంజయ్యలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు షరీఫ్, రమేష్, మాతంగి శ్రీనివాస్, ఆరోగ్యరాణి, రామేశ్వరయ్యశెట్టి, గణేష్, యూసుఫ్, కమలాకర్, శ్రీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్‌తో బిజెఎ నాయకులు

బేగంబజార్, మార్చి 13 ప్రభాతవార్త: హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్పొరేటర్లు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ముఖ్యంగా గోషామహల్ నియోజకవర్గం బిజెపి డి.గోపాల్‌జీ, కార్పొరేటర్ లాలాసింగ్, బిజెపి కన్వీనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు కంటోన్మెంట్.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. వెస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ 107 కేంద్రంలో 67 మంది ఓటర్లు ఉండగా 58 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రియాంక, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.నేతాజీలు తెలిపారు.

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికలు వాయిదా వేయాలి

అడిషనల్ కమిషనర్ కృష్ణవేణిని కలిసిన జీవన్‌గౌడ్

ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణికి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేతలు జీవన్‌గౌడ్, జనార్ధన్‌లు

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త : అంబర్‌పేట మహాంకాళి అమ్మవారి దేవస్థాన సేవా సమితి ఎన్నికలను వాయిదా వేయాలని పలువురు బిఆర్ఎస్ నేతలు దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ప్రత్యేకంగా ఉన్నతాధికారులకు, అంబర్‌పేట పోలీసులకు లేఖలు పంపించగా, సోమవారం ఆపార్టీ సీనియర్ నాయకులు ఎ.జీవన్‌గౌడ్, ఎం.జనార్ధన్‌లు రాష్ట్ర దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాధాయ శాఖ అనుమతిలేకుండా ఈ నెల 26వ తేదీన అంబర్‌పేట మహాంకాళి దేవస్థాన సేవా సమితి ఎన్నికలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా వినతిపత్రంలో పేర్కొన్నారు. అంబర్‌పేట మహంకాళి ఆలయం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలో ఉన్నాక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ఈ సందర్భంగా జీవన్‌గౌడ్ ప్రశ్నించారు. గత 20 ఏళ్ల క్రితం నమోదైన నాటి ఓటర్లతో ఎన్నికలు నిర్వహించడం ఏకపక్ష నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా విరుపాక్ష సహిత రేణుకా ఎల్లమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు

అమ్మవారి పూజలో పాల్గొన్న మేకల ముత్యంరెడ్డి స్థానిక భక్తులు

తార్నాక, మార్చి 13 ప్రభాతవార్త: న్యూ రాఘవేంద్రనగర్‌లోని శ్రీరుపాక్ష సహిత రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షిక బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 11న ప్రారంభమైన వేడుకలు సోమవారం ఆలయంలో పండపారాధన పూజ, సకల దేవతుల భీజాక్షరాల హోమం, రుద్ర చండిహోం, సాయంత్రం అష్టబలిహరణ, కుష్మాండ బలి పూజ కన్నుల పండువగా నిర్వహించారు. అదేవిదంగా శిఖరంపై పంచామృతాలు, గంగానది తీర్థంతో అభిశేకం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవ వేడుకలకు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆలయకమిటి సభ్యులు మేకల ముత్యం రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు ప్రధాన అర్చకులు టి.రవికుమార్ శర్మ, పవన్ శర్మ తధితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

ఇన్స్‌పెక్టర్లు రామకృష్ణ, నాగరాజు

విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహణ కల్పిస్తున్న ఇన్స్‌పెక్టర్లు రామకృష్ణ, నాగరాజు తదితరులు

తార్నాక, మార్చి 13 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలపై అవగాహణ కల్గిఉండాలని నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్, టీటీఐ బేగం పేట్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ, నాగరాజు పేర్కొన్నారు. టీటీఐ బేగంపేట్ ఆధ్వర్యంలో ఓబీఎస్ డిగ్రీ కళాశాలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ట్రాఫిక్ ఉల్లంఘనలపై, దాని వల్ల జరిగే అనర్థాలపై అవగాహణ కల్పించారు. ట్రాఫిక్ నియమాలు మనందరి భద్రత, క్షేమం కోసమే అని ప్రతి ఒక్కరు ఆలోచించాలని పేర్కొన్నారు. నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగవన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దేవి, ట్రాఫిక్ సిబ్బంది శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది : పెద్దాల శారద

కంటోన్మెంట్, మార్చి 13 ప్రభాతవార్త: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని 5వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకురాలు పెద్దాల శారధ నర్సింహ్మా తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అదే విధంగా బస్తీలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమానికి ఆకర్శితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారు

బోరబండ చౌరస్తాలో జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న షేక్ షరీఫ్

యూసుఫ్‌గూడ, మార్చి 13, ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బోరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పోరేటర్ షేక్ షరీఫ్ దాదాపు రెండువందల మందితో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా శాసన సభ్యులు గోపినాథ్ వారందరికి బిఆర్ఎస్ కండువతో పార్టీలోకి ఆహ్వానించారు. శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ మట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చాలని పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందుతున్నాయని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. గతంలో బోరబండలో అనేక సమస్యలు ఉండేవని ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బోరబండ డివిజన్‌ను బంగారు బండగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గతంలో బోరబండలో రౌడీయిజం ఉండేదని ఇప్పుడు అలాంటివి ఏవి లేవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో కోట్లాది రూపాయలతో మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమదృష్టికి తీసుకురావాలని వాటి పూర్తి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. అనంతరం షేక్ షరీఫ్ మాట్లాడుతూ తాను ప్రజా సమస్యల కోసం పోరాడుతూ ఎప్పటికపుడు ప్రజలకోసం కృషిచేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రికేటీఆర్ నియోజకవర్గం శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా ప్రజ సమస్యలతో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా కృషిచేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో జితేందర్, శ్రీనివాస్,మహేష్, పద్మ, సద్దామ్, లత, ఆస్మా, సాఫియా, పార్వతమ్మ, లక్ష్మమ్మ, షేక్‌ఇర్ఫాన్,లు చేరగా ఈకార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్, కోఆర్డినేటర్ విజయ్‌సింహ, తన్నుఖాన్, డివిజన్ ఇన్‌చార్జ్ సిరాజ్, ఆలయ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, దేవమణి, సరళ, సిహెచ్ కవిత, శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో మంచినీరు, డ్రైనేజీల సమస్యలను పరిష్కారించాలి

వాటర్‌వర్క్స్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీరు, డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్, కొత్త పైప్‌లైన్‌ల సమస్యలను పరిష్కారించాలని డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ వాటర్‌వర్క్స్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె పలు బస్తీవాసులు, అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి సోమవారం నారాయణగూడలోని వాటర్ వర్క్స్ మేనేజర్, అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో మ్యాన్‌హోల్స్‌తోపాటు డ్రైనేజీ పైప్‌లైన్‌ల సమస్య, మంచినీటి సరఫరా తక్కువగా రావడం, కొత్త లైన్‌లు వేయాలని వాటర్ వర్క్స్ అధికారులను కోరడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా హైదర్‌గూడలోని ఒక అపార్ట్‌మెంట్‌లో సుమారు వందకుపైగా ఫ్లాట్లు ఉన్నాయని, వాటికి నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, వెంటనే సరఫరా చేయాలని ఆమె కోరారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE

The e-tender is invited for for transportation of Seeds and packing Materials, from Telangana and Andhra Pradesh, which includes NSC, Central State Farm, Jawalgera, Sindhanur Taluk, Raichur District, Karnataka to anywhere in Telangana and Andhra Pradesh and also throughout India, from the reputed transporters as given in our web-site. The Bid may be downloaded from NSC E-procurement portal https://indiaseeds.enivida.com or from NSC website www.indiaseeds.com. The last date for submission of Bids is **06.04.2023 at 15.00 Hrs. and will be opened on same day at 15.30 Hrs.** The detailed terms and conditions can be seen from tender schedule / website.
Any changes will be placed only on NSC web-site.
No. 3(4)/MKTG/NSC-HYD/2022-23/
Dated: 13.03.2023
(A.BRITTO)
REGIONAL MANAGER

IN THE COURT OF HONOUBLE IX ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURTS: AT HYDERABAD
G.W.O.P. No. 3 OF 2023
BETWEEN:
1) Smt. Chandini Jain W/o Late Mukesh Jain, Aged 30 years, Occ: House wife.
2) Baby M. Kesar Jain D/o Late Mukesh Jain, Minor, Aged 10 years, Occ: Student.
3) Baby M. Siyal Jain D/o Late Mukesh Jain, Minor, Aged 5 years, Occ: Student.
All are the R/o H.No.8-3-231/B/7, Sri Krishna Nagar, Yousufguda. Hyderabad-500045 (Petitioners No.2 and 3 being are minors represented by their natural mother as Guardian i.e. Petitioner No.1)
...PETITIONERS
AND
To
All Concerned ...RESPONDENTS
Please take Notice that the above GWOP No.3 of 2023 is posted for your appearance in the above Suit on 23.03.2023, if you fail to attend before the Hon'ble Court in the above Suit on **23.03.2023 at 10.30 A.M,** the matter will be decided Exparte.
By Order of the Hon'ble IX Additional Chief Judge, City Civil Courts, At: Hyderabad.
Sd/- B. Muralidhar Yadav
Advocate
Counsel for Petitioners
H.No.9-4-36/1, Lions Town Colony, Hashmathpet, Old Bowenpally, Secunderabad-9,
Mob: 9392007999

NOTICE
IN THE COURT HON'BLE 1st ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI
O.S. No. 08 OF 2023
Between:
Gangichetty Lakshmi & 3 Others
...Plaintiffs
AND
1. The Tahsildar, Uppal (M), Medchal-Malkajgiri District.
2. ALL CONCERNED ...Defendants
It is hereby informed to General Public that, Plaintiff No.1 herein who is the wife and Plaintiff No.2 to 4 herein are the sons of the late. Gangichetty Ramchander Goud have filed the above suit, praying the Hon'ble Court to declare them as **LEGAL HEIR** of late G. Ramchander Goud in respect of his properties of Suit schedule property of "A" & Suit schedule property "B"
SUIT SCHEDULE PROPERTY OF "A"
All that the plot No.9 & 10 parts and building residential and non-residential bearing D.No.4-1-92/3/A, PTI No. 1010404608 for residential and D.No.4-1-92/3/A/NR, PTI No. 1010410479 for Non-residential, in survey No.206/1, admeasuring 340 Sq.yards or 284.2 Sq.Mtrs., situated at

మాసాబ్ చెరువును కాపాడండి : మల్‌రెడ్డి రంగారెడ్డి

కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

శాటిలైట్ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి

మాసాబ్‌చెరువును సందర్శించిన మల్‌రెడ్డి, కౌన్సిర్లు తదితరులు

తుర్కయాంజల్, మార్చి 13 ప్రభాతవార్త : మాసబ్ చెరువు ఎఫ్‌టిల్ పరిధిలో మట్టి పోసిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోసిన మట్టిని ఎత్తివేసి మాసాబ్ చెరువును వెంటనే శాటిలైట్ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దురాళ్లు ఏర్పాటుచేయాలని మాజీఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కౌన్సిలర్లతో కలిసి డిమాండ్ చేశారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీపరిధిలోని మాసఖ్ చెరువు ఎఫ్‌టిల్ లోపల మట్టి పోయడాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం మల్‌రెడ్డి మాట్లాడుతూ మాసబ్ చెరువలో ఉన్న ఎఫ్‌టిల్ హద్దురాళ్లు లోపల ప్రక్కనే ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు వందల కోట్ల రూపాయలు విలువకలిగిన చెరువులో నీళ్ళుండగానే ట్రాక్టర్లతో బయటనుంచి మట్టితీసుకొచ్చి చెరువులో ఎలా నింపుతారని ప్రశ్నించారు. ఎఫ్‌టిఎల్ హద్దురాళ్లు లేకుండా చేసి మట్టిని పోసి నింపడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. చెరువులో నీరుండగా మట్టితో పుడ్చడాన్ని ఖండిస్తున్నామన్నారు. సాగర్ హైవే రోడ్డు ప్రక్కనే ఉన్న చెరువును మట్టితో నింపుతుంటే ఇరిగేషన్ అధికారులు, ఆర్‌డిఓ, ఎమ్మార్వో చర్యలు తీసుకోకుండా ఏమి చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన కనీస భాద్యత కూడా లేదా అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు చూస్తూ ఉన్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులు, కుంటలను శాటిలైట్ ద్వారా రీ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దురాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రియల్ ఎస్టేట్, పట్టణీకరణ, పరిశ్రమలు పేరుతో పెద్ద ఎత్తున కబ్జాదారులు కబ్జాలు చేస్తున్నారని అధికారులుమాత్రం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారులు వేంటనే స్పందించి మాసాఖ్ చేరువలో పోసిన మట్టిని ఎత్తివేయాలని మట్టి పోసిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని హెచ్చరించారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పెద్ద ఎత్తున సాగర్ రహదారిపై ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్తకుర్మా మంగమ్మశివకుమార్, కౌన్సిలర్లు కొండ్రు మల్లేష్, కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, మర్రి మాధవిమహేందర్‌రెడ్డి, రేవెల్లి హరితయాదగిరి, బొక్క రవీందర్‌రెడ్డి, నక్క శివలింగంగౌడ్, కమిషనర్ సాబేర్‌అలీ, మధుసూదన్‌రెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, కాకుమాను చెన్నయ్య, పూజారి శంకరయ్య, సామ భీమిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్‌ను అన్ని రంగాలలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే దేవిరెడ్డి

మన్సూరాబాద్‌లో కాలనీవాసులతో చర్చిస్తున్న సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను ఒక్కోక్కటిగా పరిష్కరిస్తూ ఎల్‌బినగర్‌ను అన్నిరంగాల్లో రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్‌వాక్‌లో భాగంగా ఆయన మన్సూరాబాద్ డివిజన్ పరిదిలోని వీకర్‌సెక్షన్ కాలనీ, కాస్మోపాలిటిన్ కాలనీ, అమ్మదయనగర్, రాగల ఎన్‌క్లేవ్, వివేకనందనగర్ కాలనీలలో పాదయాత్ర చేసి కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీకర్ సెక్షన్ కాలనీలో రోడ్ల మీద మంచినీరు ప్రవహించకుండా చూసుకోవాలని, నీటిని వృదా చేయరాదని ఆయన సూచించారు. వివేకనందనగర్‌లో నెలకొన్న డ్రైనేజ్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అదే విదంగా పెద్దచెరువు అభివృద్ధిపనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేష్, రాంకోటి, అశోక్‌యాదవ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

గోవా కాంగ్రెస్ మాజీ చీఫ్ అమిత్ పత్కర్

సరూర్‌నగర్, మార్చి 13 ప్రభాతవార్త: తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గోవా పిసిసి మాజీ అధ్యక్షుడు, మహేశ్వరం నియోజకవర్గ హాత్ సే హాత్ జోడో యాత్ర ఇంఛార్జి అమిత్ పత్కర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జడ్పీ మాజీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేవ భాస్కర్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన అల్మాస్‌గూడలోని 2, 3, 4 డివిజన్లలో పాదయాత్రలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉందని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పాలనలో విసిగిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారనీ ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా

అల్మాస్‌గూడలో హాత్ సే హాత్ జోడో యాత్రకు హాజరైన గోవా పిసిసి మాజీ అధ్యక్షుడు అమిత్ పత్కర్

వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జగదీశ్, బాసిత్, మాజీ జడ్పీటిసి బంగారు సత్యనారాయణ, బోయపల్లి వెంకట్‌రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, అమృతా నాయుడు, సుభాన్ యాదవ్, మల్గారి శ్రీధర్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, మల్గారి శ్రీకాంత్‌రెడ్డి, రామిడి వేణుగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి జగన్మోహన్‌రెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, కన్నెమోని రాజు యాదవ్, ఎదుల్ల ప్రతాప్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, వెంకటేశ్, భిక్షపతిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సుల్తాన్‌పూర్‌లో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

క్రికెట్ టోర్నీని ప్రారంభించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 13 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సుల్తాన్‌పూర్‌లోనున్న ఎబిఆర్ గ్రౌండ్స్‌లో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, యువజన విభాగం నాయకుడు జెనిగె శ్రీనివాస్ యాదవ్‌ల సహకారంతో పార్టీ నాయకుడు అమర్‌సింగ్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి టాస్‌వేసి టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెనిగె భారతమ్మ కొమురయ్యయాదవ్, కార్పొరేషన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్ద బావి ఆనంద్‌రెడ్డి, కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనాచారి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, బొడ్రమోని రమేష్ ముదిరాజ్, నాయకులు ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామిడి తూఫాన్‌రెడ్డి, బొర్ర మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు అర్పిస్తున్న కార్పోరేటర్ శాంతిశేఖర్, తాడూరి శ్రీనివాస్

నాచారం, మార్చి 13 ప్రభాతవార్త: సంస్కృతంలో ఉన్న రాయాయణాన్ని సరళమైన భాషలో అందరికి అర్థమయ్యే విధంగా తెలుగులో అనువదించి ఎంతో పేరుగాంచిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబా అని కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ కొనియాడారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి వారు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇలాంటి గొప్ప కవయిత్రి కుమ్మరి కులంలో జన్మించడం అందరికి గర్వకారణమని తాడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేతరాశి కృష్ణ, గుడిపల్లి నరసింహ్మ, కానుగుల మహేష్‌తధితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాచకొండ సిపి డిఎస్ చౌహాన్

సరూర్‌నగర్,మార్చి 13 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా జరిగింది. ఈ కేంద్రంలో పోలింగ్ ముగిసే సమయానికి 86.05 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1110 మంది ఓటర్లలో 955 ఓట్లు పోలయ్యాయి. 500 మంది పురుషులు, 455 మంది మహిళలు ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్, ఎల్‌బినగర్ డిసిసి సాయిశ్రీ, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డిలు జిల్లెగూడలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి బందోబస్తు విషయంలో సూచనలు చేశారు. పోలింగ్ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

మంత్రసానుల సేవలు అభినందనీయం : కాచం సుష్మ

మంత్రసానులను సత్కరించిన కాచం సుష్మ

ఎల్.బి.నగర్, మార్చి 13 ప్రభాతవార్త: మహిళా దినోత్సవం సందర్భంగా చైతన్యపురిలో కాచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాచం సుష్మ అధ్యక్షతన 50మంది మంత్రసానులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడు తూ సమాజ మనుగడకు, మనిషి పుట్టుకకు మంత్రాసానుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రబుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీల సంఖ్య ఘననీయంగా పెరిగిందని తెలిపారు. పూర్వం గ్రామీణ వ్యవ స్థలో ప్రథమ వైద్యులుగా మంత్రసానులుగా వ్యవహరించే వారని, అలాగే గర్భిణీలు మూడు నెలలు వరకు వాళ్ళ సంర క్షణలో ఉండేవారని తెలిపారు. వారిసేవలను గుర్తించి మంత్రసానులను సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో క్షవురా వృత్తిదారుల సంగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లేష్‌నాయి, చందర్ నాయి, కాచం ఫౌండేషన్ సబ్యులు కాచం సాయి, లోకేష్‌ఠాకూర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు హబ్సిగూడలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు వెంకటయ్యకు రూ.60వేలు, అఖిల్‌కు రూ.60వేలు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గరిక సుధాకర్, శివ, సూరం శంకర్, శివకుమార్, జయకృష్ణ, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

బిజెపి అభ్యర్థి ఎవిఎన్‌రెడ్డిని గెలిపించాలి : ఎన్వీఎస్ఎస్

రామంతాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త : బిజెపి బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవిఎన్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి సూచించారు. ఈ మేరకు సోమవారం రామంతాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద బిజెపి బలపర్చిన అభ్యర్థి ఎవిఎన్‌రెడ్డికి మద్దతుగా ఉపాధ్యాయులను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం ఖాయమన్నారు. బిజెపికి ఉపాధ్యాయులు పూర్తి మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, సంకూరి కుమార స్వామి, నారాయణదాసు, స్వామియాదవ్, ప్రదీప్, ఆలే నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నేతల ప్రచారం

రామంతాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉప్పల్, రామంతాపూర్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను కలిసి విన్నవించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు వెళుతున్న ఉపాధ్యాయులను కలిసి తమ అభ్యర్థి గురించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసిప్రతినిధి తౌఫిక్, సుర్వి మురళీగౌడ్,కంది శ్రవణ్‌రెడ్డి, అకారపు అరుణ్‌కుమార్, లింగంపల్లి రామకృష్ణ, సందీప్, కిషోర్,కోటేష్, ధర్మేందర్, శివకాంత్, యోగి విశాల, లక్ష్మణ్, షబ్బీర్, శంకర్, భాను తదితరులు పాల్గొన్నారు.

బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద తదితరులు

ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త : బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ ఆలయం ప్రాంగణంలో బీహార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాస్‌కుమార్, ఇంచార్జీ దిలీప్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ హోలీ వేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ మిలన్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిభంభించే విధంగా హోలీ చేసుకోవాలని సూచించారు. బీహార్ అసోసియేషన్ భవన నిర్మాణానికి చేయూత అందిస్తానని ఆయన తెలిపారు. మరో పది రోజుల్లో బీహార్ సిఎంను కలువనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సేలం, రాంసింగ్, రవిసింగ్, ఎస్ఎస్ శేఖర్‌సింగ్, పలువురు బీహార్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

శైలజకు వినతి పత్రాన్ని అందజేస్తున్న చొక్కారావు

మలక్‌పేట, మార్చి 13 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే డిడిఆర్‌ఎస్ నిధుల ఫైళ్లను త్వరగా కేంద్రానికి పంపించాలని కోరుతూ సోమ వారం మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజను కలిసి డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పొను గోటి చొక్కారావు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రాంట్స్ రాక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే కేంద్రం దృష్టికి తీసుకురావాలని కోరారు. వెంటనే స్పందించిన డైరెక్టర్ శైలజ ఫైల్స్ మొత్తాన్ని పంపిస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాబ్ ఎఒ మధుసూదన్‌రావు, కోశాధికారి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధుల ఫైల్‌ను కేంద్రాలని పంపండి : చొక్కారావు

యువత స్వయం ఉపాధితో ముందుకు రాణించాలి : రాగిడి

చిలుకానగర్‌లో కోరియర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త : యువత స్వయం ఉపాధితో రాణించేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చిలుకానగర్ డివిజన్‌లో యూత్ నేతలు నరసింహారెడ్డి, రాఘవేందర్‌రెడ్డిలు ఏర్పాటు చేసుకున్న నూతన కోరియర్ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశించకుండా స్వయం ఉపాధివైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అబ్దుల్ రషీద్, వంజరి సంతోష్, భానుగౌడ్, సాయిబాబా, మధన్‌గౌడ్, నరేష్, శ్రవణ్‌కుమార్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నారా మహేష్, రాజు, వెంకట్, రజనీకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లార్డ్స్ శ్రీ విద్యావాణి హై స్కూల్ వార్షికోత్సవం

ఆట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సరూర్‌నగర్, మార్చి 13 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆర్‌ఎన్‌రెడ్డినగర్ లార్డ్స్ శ్రీ విద్యా వాణి హై స్కూల్ 18వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. వార్షికోత్సవంసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఈ అభ్యాసన అకాడెమీ సిఇఒ ఫణి పవన్, కార్పొరేటర్ కీసర హరినాథ్‌రెడ్డి, లార్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీలత, అనూరాధ, పాఠశాల ప్రిన్సిపాల్ కిషన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : అనితానాయక్

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న చైర్‌పర్సన్ అనితానాయక్

అడిషనల్ డైరెక్టర్ రవికుమార్‌ను సన్మానిస్తున్న వివేకానంద్

మలక్‌పేట, మార్చి 13 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, మార్కెట్ కమిటీ అడిషనల్ డైరెక్టర్ పురం రవికుమార్,తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్‌లు పేర్కొన్నారు. మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అసోసియేషన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్, భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యసంరక్షణకోసం ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. అగ్రి ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బ్లూస్ అధ్యక్షుడు మారేపల్లి విజయానంద్‌లు మాట్లాడుతూ సుమారు 500 మంది రైతులు, వ్యాపారస్తులు, హమాలీలు తదితరులకు బిపి, షుగర్, బోన్ డెన్సిటీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గౌరవ అతిథులుగా లయన్ దేవర రాజేశ్వర్, లయన్ రఘునాథ్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, ఇనకంట్యాక్స్ అడిషనల్ కమిషనర్ వనం సురేందర్, కార్యదర్శి రవీందర్ రెడ్డి విచ్చేయగా నిర్వాహకులు సంతోష్‌కుమార్, శ్రీనివాస బాబు, దేవత అశోక్‌కుమార్‌గుప్త, రాధాకృష్ణ, విజయ్ భాస్కర్, రాజేష్, వినోద్‌కుమార్, సత్యలింగం, మైల రవికాంత్, బట్కిరి విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న రామ్మోహన్‌గౌడ్

ఎల్.బి.నగర్, మార్చి 13 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మ దినం సందర్భంగా చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని దిల్‌సుఖ్‌నగర్ శ్రీకనకదుర్గ దేవాలయంలో కవిత ఆయురారోగ్యాలతో ఉండాలని 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైతన్యపురి డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిహెచ్‌యంసి పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బూరుగు తులసీదాస్, డాక్టర్ బి.విజయరంగా, నాయకులు పవన్, శ్రీనివాస్ యాదవ్, గట్టు శ్రీనివాస్, గంగిడి సుదర్శన్‌రెడ్డి, పోచిరెడ్డి, రమణారెడ్డి, అవుల సురేందర్, శోభారాణి, సంగీత, సరిత, తిరుమల్‌రెడ్డి, వీరన్నయాదవ్, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చిత్రాలేఅవుట్ ఎన్నికలలో నగేష్ ప్యానెల్ విజయం

విజయోత్సాహంతో పెండ్యాల నగేష్ ప్యానెల్ బృందం

ఎల్.బి.నగర్, మార్చి 13 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ చిత్రాలేఅవుట్‌కాలనీ ఎన్నికలలో పెండ